వార్త, శుక్రవారం 28, అక్టోబర్ 2022

## చేనేత రంగంపై కేంద్రం కక్ష్య సాధింపును మానుకోవాలి

### నూలు పై 5% జీఎస్టీ ని రద్దు చేయాలి : వెంకటేష్

**పెద్దమండడి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చేనేతరంగం పై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష్య సాధింపు తీరును వెంటనే ఉపసంహరించుకోవాలని వెల్టూరు వెంకటేశ్వర ఉన్ని చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూలు పై కేంద్ర ప్రభుత్వ విధించిన 5% జీఎస్టీ ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి పోస్టు కార్డులను పంపారు. రెక్కాడితే గానీ డొక్కాడని దీన స్థితిలో ఉన్న చేనేత కార్మికులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ఆర్థిక భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు రకాల సబ్సిడీ లు అందిస్తుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్
వార్త



## నిరుద్యోగులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**వెల్దండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మన ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మన ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆర్థిక చేయూత, భరోసానిచ్చి ఉన్నత స్థాయిలో నిలుపాలన్నదే తన ఆశయమని, ఆ విధంగా అనేక రకాలుగా కృషి చేస్తున్నామన్నారు. నిరుద్యోగులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాణించినప్పుడే అభివృద్ధి చెందుతారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైన మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. పోలీస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాధించిన వారికి మెయిన్స్ పరీక్షలకు కావాల్సిన స్టడీ మెటిరియల్స్, షూష్‌తో పాటు ఇతర సామాగ్రిని అందిస్తున్నామన్నారు. బుధవారం ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్‌రెడ్డి చౌదర్‌పల్లి, పల్గుతాండల్లో 24 మంది అభ్యర్థులకు అందించినట్లు తెలిపారు. త్వరలోనే అభ్యర్థులందరికి అందిస్తామన్నారు.

# అభివృద్ధిలో పంచాయతీలకు ఉత్తమ అవార్డులు

## వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** జాతీయ ఉత్తమ గ్రామ పంచాయితీలుగా అవార్డుల ఎంపికలకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులకు ఆదేశించారు. గురువారం ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఎంపీడీలు, ఎంపీఓ లతో జాతీయ పంచాయితీ అవార్డు కార్యాచరణపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామా పంచాయితీలలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, నమోదు చేసిన పూర్తి వివరాలు ఆయా మండల స్థాయిలో హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు అందుబాటులో ఉంచాలని ఆమె తెలిపారు. ఉత్తమ గ్రామ పంచాయితీలుగా వివిధ విభాగాలలో అభివృద్ధి సాధించాలని ఆమె సూచించారు. పేదరిక నిర్మూలన మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకర గ్రామ పంచాయితీ, పిల్లల స్నేహ పూర్వక పంచాయితీ, తగినంత నీటి సమృద్ధి గల పంచాయితీ, పచ్చదనం-పరిశుభ్రత, స్వయం సమృద్ధి-మౌలిక సదుపాయాలు, సామాజిక సురక్షితమైన పంచాయితీ, మంచి పరిపాలన పంచాయితీ తదితర విభాగాలలో మెరుగైన సేవలందించాలని అధికారులకు ఆమె ఆదేశించారు. జిల్లాలోని 255 గ్రామపంచాయితీ, మహిళా స్నేహ పూర్వక పంచాయితీలలో ఉత్తమ గ్రామ గ్రామ పంచాయితీల అవార్డుకు పోటీ పడాలని, ఇందుకు అవసరమైన పనులు చేపట్టి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, జడ్పీసీఈఓ, డీఆర్‌డీఓ నరసింహులు, డబీపీఓ సురేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిశంకర్, డీఎల్‌పీఓ, అదనపు డీఆర్‌డీఓ కృష్ణయ్య, రేణుక జిల్లా అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయితీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, హాజరైన అధికారులు



టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

## మునుగోడులో టీఆర్ఎస్ ఓటమి తప్పదు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి

**వనపర్తి టౌన్,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు స్థానిక వివేకానంద చౌరస్తాలో టీఆర్ఎస్ నిరంకుశ పాలన అంతమొందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మ ను దహనం చేసిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ల కొనుగోలు బాగోతం కేసీఆర్ ఆడిన డ్రామాలు అని బీజేపీ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు ఫాంహౌస్ నుండి ప్రగతి భవన్ వరకు చీకట్లో వెళ్లడం ఏంటనిఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయి కాబట్టి ఎమ్మెల్యేలను కొనే అవసరం బీజేపీ పార్టీకి లేదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదని ఓటమిని జీర్ణించుకోలేక ఎమ్మెల్యే లు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఆడుతున్న నాటకంలో ఇది ఒక భాగమని టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన మునుగోడు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి మునుగోడు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని ఆయన అన్నారు. కేసీఆర్ కు చేతనైతే యాదాద్రి నరసింహా స్వామి ముందు ప్రమాణం చేసి తప్పుని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. మునుగోడులో జరగబోయే ఎన్నికల కోసం మండలానికో మంత్రి గ్రామానికి ఒక ఎమ్మెల్యేను గల్లీకి ఒక జిల్లా అధ్యక్షున్ని నియమించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కో ఇన్చార్జ్ జింకల కృష్ణయ్య, స్టేట్ సెన్సార్ బోర్డు ఫిలిం మెంబర్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమరాస్వామి, మాజీ కౌన్సిలర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.సీతారాములు,ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, పరుశురామ్, ఎ.కుమార్, సామేల్, శివారెడ్డి, సుబ్రమణ్యం, విష్ణు, కిరణ్, మధు, కాటమోని కృష్ణ, బి.వెంకటేష్, భూపతి గౌడ్, ఓం ప్రకాష్, కంచె రాము, శ్రీనివాస్, బుడ్డన్న, సూగూరు రాము అధ్యక్షత వహించారు.

## ఉప్పునుంతలలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉప్పునుంతల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని మోహినాబాద్‌లోని ఓ ఫాంహౌస్‌లో బీజేపీకి అమ్ముడబోయిన ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణల పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. రూ.100కోట్లకు అమ్ముడుబోయిన ఎమ్మెల్యేలను సీఎం కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు దొందు దొందేనన్నారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డితో పాటు సదగోడు, అయ్యవారిపల్లి గ్రామాల సర్పంచ్‌లు మల్లారెడ్డి, యాదిరెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, తిరుపతయ్యగౌడ్, రామకృష్ణ, వెంకటయ్యగౌడ్, హన్మంత్‌రెడ్డి, వార్డు సభ్యులు వీరస్వామి, సత్యనారాయణ, లక్ష్మయ్య, ధర్మారెడ్డి, జంగయ్య, అచ్యుతారెడ్డి, మహేష్, శేఖర్‌గౌడ్, శ్రీశైలం, గోవింద్‌సింగ్, ఖాసీం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన గుర్తింపు లేని వాహనాల బహిరంగ వేలం : ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో వివిధ కారణాలతో కేసులలో, పోలీసుల తనిఖీలలో పట్టుబడిన వాహనాలను ఎవరు గుర్తించటేని వాహనాలను అక్టోబర్ 28వ తేదీన బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. అబాండెడ్ వాహనాలుగా ఉన్న 125 వాహనాలను అక్టోబర్ 29వ తేదీన ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని నాగవరంలోని పోలీసు సాయుధదళ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈవాహనాలను బాదితులు గుర్తించి తీసుకెళ్లేందుకు ఇచ్చిన గడువు ముగిసినందున అక్టోబర్ 29వ తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 2నాలుగు చక్రాల వాహనాలు, 117 ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. వీటిని జిల్లా కేంద్రంలోని నాగవరంలోని సాయుధదళ కార్యాలయం ఆవరణలో ఉంచడం జరిగిందని, వేలంలో పాల్గొనాలని అనుకునే వారు వాహనాలను ముందుగా చూసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని, బహిరంగ వేలంలో పాల్గొనాలని అనుకునే వారు ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించి వేలంలో పాల్గొనాలని ఇతర వివరాలకు సాయుధదళ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకట్ ను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. వివరాలకు 84989746 40,7901153006 లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## మునుగోడులో వనపర్తి బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం

**వనపర్తి టౌన్,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలోని మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా వనపర్తి బీజేపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండలంలో లెంకలపల్లి గ్రామంలోని 252 బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు వనపర్తి జిల్లా ఇన్చార్జ్, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, ఎల్లేని సుధాకర్ రావు తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. బీజేపీ ఇంటింటి ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడిస్తారని వారు తెలిపారు. ప్రచారంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, అధికార ప్రతినిధి పెద్దిరాజు, కొల్లాపూర్ అసెంబనఈల కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వనపర్తి బీజేపీ నాయకులు

# మునుగోడులో టీఆర్ఎస్ విజయం ఖాయం

## టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేస్తే సహించేదిలేదు.. నిరసనగా నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దహనం



కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



పెద్దమండడిలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన తెరాస నేతలు



కల్వకుర్తిలో మోడీ బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం బీజేపీ కి వ్యతిరేకంగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అరాచకాలకు హద్దు లేకుండా పోతుందని ఆయన అన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో టీఆర్ఎస్ ఎమ్మెల్యే లను ప్రలోభాలకు గురి చేస్తూ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ ప్రయత్నాన్ని మా టీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపీ పెద్దలకు గుణపాఠం నేర్పుతూ, నేడు వారి యొక్క అరాచకాలను యావత్ ప్రపంచానికి తెలిసే విధంగా భారతదేశం సిగ్గుపడేలా బీజేపీ ప్రభుత్వం నిస్సిగ్గుగా ప్రభుత్వాలను కూలద్రోస్తూ రాక్షస ఆనందం పొందుతూ, ఈ దేశాన్ని విచ్చిన్నం చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, గొల్ల కాపుల సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ యువత, మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

### పెద్దమందడిలో..

**పెద్దమందడి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు ప్రయత్నాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను తెరాస నాయకులు దగ్ధం చేశారు. తెరాస పార్టీ ఆదేశాల మేరకు పెద్దమందడి మండల కేంద్రంలో గురువారం గాంధీ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెరాస నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ అధికార పార్టీని కూల్చేందుకు ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేస్తుందని అందులో భాగంగా బుధవారం తమ పార్టీకి చెందిన 4ఎమ్మెల్యే లను డబ్బులు, పదవులు ఆశ చూపి ప్రతోభం పెట్టి పార్టీలో చేర్చుకున్నందుకు చేసిన కుతంత్ర బయటపడిందని అన్నారు. బీజేపీ తీరు ను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పెద్దమందడి మండల కేంద్రంలోని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సత్యారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి దొడగుంటపల్లి కొన్నూరు శ్రీనివాస్ రెడ్డి, వెల్టూరు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ యాదవ్, చిన్న రఘువర్ధన్ రెడ్డి, పెద్దమందడి ఉపసర్పంచ్ రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్ పుల్లన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో..

**కల్వకుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను ప్రధాని మోడీ, బీజేపీ అగ్రనేత అమిత్‌షా అపహాస్యం చేస్తున్నారని టీఆర్ఎస్ నేతలు బీజేపీ తీరుపై మండిపడ్డారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆదేశానుసారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్న మోడీ, అమిత్‌షాలు మొన్న మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని కూల్చడం వంటి సిగ్గుమాలిన చర్య మరువకముందే రాజ్యాంగ విరుద్ధంగా మన రాష్ట్రంలో కూడా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయా



ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం దృశ్యం

లని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింగం విజయ్‌గౌడ్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మనోహర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు సైదులు, బాలునాయక్, బోజిరెడ్డి, ఏజాస్, నూనె శ్రీను, సోమ్లనాయక్, పరుశరాములు, పుల్లారెడ్డి, సురేష్‌గౌడ్, పర్వతాలు, మల్లేష్, శంకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

### శ్రీరంగాపురంలో..

**శ్రీరంగాపురం,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బుధవారం ఫామ్ హౌస్ లో కొనేందుకు భారీ కుట్రకు తెరతీసిన బీజేపీ ప్రభుత్వానికి నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయిత్రిపృధ్వీరాజ్, సర్పంచ్ వినిలారాణి కురుమయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్, గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, లెక్చరర్ కురుమూర్తి, కంబాలాపురం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజవర్దన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, నాయకులు సుదర్శన్ రెడ్డి, సూరయ్య, చంద్రయ్య, జలిల్, డాక్టర్ కురుమన్న, దేవదాసు, మేకల రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పెబ్బేరులో..

**పెబ్బేరు,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను బీజేపీ పార్టీ కొనుగోలు చేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ గురువారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. స్థానిక సుభాష్ చౌరస్తాలో నిరసన తెలిపారు. మునుగోడు ఎన్నికల్లో గెలుపొందేందుకు బీజేపీ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర చేసిందని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి విమర్శించారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కర్రస్వామి, కర్రస్వామి, రాజవర్దన్ రెడ్డి, జూదం వెంకటేష్, జి.బుచ్చారెడ్డి, ఎద్దుల సాయినాథ్, ప్రభాకర్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, విక్రం గౌడ్, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

### వెల్దండలో..

**వెల్దండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.100కోట్లతో ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డబ్బులతో ఏదైన సాధించవచ్చునని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గామన్నారు. అప్రజాస్వామిక విధానాలతో దేశ ప్రతిష్టను మోడీ ప్రభుత్వం మంట గలుపుతుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, కోఆప్షన్ సభ్యులు ఎండీ. అలీమ్, నాయకులు కాదూరాం, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తిర్మల్‌రావు, బాలరాజు, రాజుయాదవ్, ఆనంద్, ప్రసాద్, తానేష్, నిరంజన్, గోపాల్, సమీర్ అహ్మెద్ షేక్, అంజయ్య, ప్రభాకర్, కృపానందంతో పాటు తదితరులు ఉన్నారు.



నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



బీజేపీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లఘు చిత్రాన్ని తీస్తున్న కర్ణవోల్లా యూట్యూబ్ చానల్ బృందం సభ్యులు

## పోలీస్ స్టేషన్‌లో లఘు చిత్రం చిత్రీకరణ

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కర్ణవోల్గా యూ ట్యూబ్ చానల్ బృందం సభ్యులు లఘు చిత్రాన్ని చిత్రీకరించారు. ప్రతి మనిషి జీవితంలో ఒకే అవకాశం ఉండదని, అక్కడే జీవితం ముగిసిపోదని, మరో అవకాశం ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలనే అంశంతో ఈ లఘు చిత్రాన్ని తిస్తున్నట్లు లఘు చిత్ర దర్శకుడు సురేష్ రాజు తెలిపారు. ఈ లఘు చిత్రానికి నిర్మాత మహేష్, కథానాయికగా వసుందర తదితరులు నటిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఈ చిత్రానికి సహకరించినందుకు ఎస్ఐ సుభాష్ గౌడ్‌కు, పోలీసు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముమ్మాటికి కెసిఆర్ కుట్రే



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలు విషయంపై బిజెపిపై ఆరోపణలు సీఎం కేసీఆర్ కుట్రేఅని బిజెపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద వారు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల డ్రామ అంశం పూర్తిగా కేసీఆర్ స్క్రిప్ట్ అని ఆయన ఆరోపించారు. మొయినాబాద్ ఫాం హౌజ్‌లో జరిగిందంతా పెద్ద డ్రామా అని, మునుగోడులో ఓటమి భయం తోనే అధికార టీఆర్ఎస్ పార్టీ డ్రామా ఆడిందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ బిజెపి మాత్రమే అని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయ్యలేని అసమర్థ ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి లోకి ఏ ఎమ్మెల్యే వచ్చిన వారిని రాజీనామ చేసి, పోటి చేసి గెలుస్తారని, ఆ నలుగురు ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని చెప్పడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, మునుగోడుతో పాటు, వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, దశరథ్, బిజెపి సీనియర్ నాయకులు వనం నర్సింలు, అశోక్, స్వామి, మహెష్, నాగరాజు, ప్రవీన్, మైపాల్, నరేష్ యాదవ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి



కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** దేశ రాజకీయాలనే అప హస్యం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే కుట్రతో 400 కోట్లతో నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసే ప్రయ త్నం చేసిందని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద బిజెపి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను వారు దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెరాస ఎమ్మెల్యేలను అప్రజాస్వామికంగా డబ్బు బేరసారాలతో కోనాలని తీవ్రంగా ప్రయత్నించి ఓడిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కుమార్ గౌడ్, సర్పంచిలు లక్ష్మణ్, నాయకులు ప్రభాకర్, కోడూరి రమేష్ గౌడ్, యాదగిరి, మల్లేశం, హెమ చంద్రం, మేడి గణేష్, బాబు, వడ్ల శ్రీనివాస్, మధు, ఎదుల్‌మియా, సత్యంగౌడ్, ఆకుల దుర్గయ్య, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనంచేస్తున్న టిఆర్ఎస్ నేతలు

**నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలన్న వ్యవహారాన్ని నిరసిస్తు గురువారం నర్సాపూర్‌లోని బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేవిధంగా ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం సరైంది కాద న్నారు. మునుగోడు ఎన్నికల్లో ఓటమీ చెందుతామన్న భయంతోనే బిజెపి ప్రభుత్వం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,లింగాపూర్ సర్పంచన అశోక్, నాగులపల్లి సర్పంచన సేనాధిపతి,నాయకులు కుమ్మరి నాగేశ్, సూరారం నర్సింలు, సత్యంగౌడ్, ఆంజనేయులుగౌడ్, రాకేష్గౌడ్, హుస్సెన్, మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతాం

### -పైతర గ్రామ సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం

**కొల్చారం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని కొల్చారంమండలం పైతర గ్రామ సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం అన్నారు. గురువారం పైతర గ్రామానికి ఎస్‌డీ ఎఫ్ ద్వారా రూ. 20 లక్షలు మంజూరయ్యాయి. గ్రామంలోని దళిత వాడలో ఆ నిధులతో డ్రైనేజీ పనులను సర్పంచి సంతోష్ ఎల్లేశం చేయిస్తు న్నారు. అలాగే బీసీ కమ్యూనిటీ హాల్‌తో పాటు సీసీ రోడ్డు పనులు, నీటి కోసం రెండ బోర్లు వేసినట్లు సర్పంచి తెలిపారు. గ్రామస్థులు, పంచాయితీ వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం గ్రామస్థులు మారెల్లి రత్నయ్య మాట్లాడుతూ గత 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని కేవలం ప్రస్తుత సర్పంచి సంతోష ఎల్లేశం 3 సంవత్సరాల వ్యవధిలోనే చేశారని అన్నారు.

## చల్మెడలో వరి పంట కోత ప్రయోగం

**నిజాంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన గజ్జల ముత్యంరెడ్డి అనే రైతు సాగుచేసిన వరి పంట పొలంలో డివిజన్ ఉప గణాంక అధికారి వెంకటేశం వరి పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లా డుతూ రైతు పొలంలో 5 మీటర్ల పొడవు, వెడల్పులలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించామని తెలిపారు. పంట కోత ప్రయోగంలో 17 కిలోల 622 గ్రాముల దిగుబడి వచ్చిందని దీన్ని బట్టి ఈ రైతు పొలంలో 28 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి సందీప్, వీఆర్ఏలు పాల్గొన్నారు.



వెల్దుర్తిలో బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



కొల్చారంలో బీజేపీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వెల్దుర్తి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నానికి నిరసనగా బీజేపీ దిష్టి బొమ్మను వెల్దుర్తిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం టీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ ఓడిపోతుందనే భయంతోనే ఎమ్మెల్యేలకు డబ్బులతో ఎరవేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రజా సంక్షేమ పథకాలే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపి స్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజలే వారికి తగినగుణపాఠం చెబుతా రన్నారు. ఇకనైనా ఇలాంటి ప్రయత్నాలు మాను కోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, కొడిపల్లి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ అశోక్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశంచారి, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్‌చందర్‌గుప్త, బబ్బూరి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, కృష్ణ, గంగాధర్ పాల్గొన్నారు.

### కొల్చారంలో...

**కొల్చారం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నానికినిరసనగా కొల్చారం గ్రామం లోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బస్టాండ్‌లో గురువారం టీఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందనే భయంతోనే ఎమ్మెల్యే లకు డబ్బులతో ఎర వేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచి కరెంట్ ఉమారాజాగౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ ఎండుగుల కృష్ణ, ఘనపురం వీరా రెడ్డి, ఉపసర్పంచి వినోద్‌నాయక్, నాగయ్య, గ్యాస్ కృష్ణ, మాజీ ఉప సర్పంచి చిన్న రాములు, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌గౌడ్, సంజీవులు, చౌకత్, నాగరాణి, నర్సింలు, గొల్ల కిష్టయ్య, కుమ్మరి నాగరాజు, కోరంపల్లి గోపి, పాండ్ర వెంకటేశం, చౌరిగారి ప్రవీణ్, చౌరిగారి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి శ్రేణులు

**నిజాంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను టీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు గురువారం నాడు నిజాంపేట మండల బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్ మట్లాడుతూ మునుగోడులో బీజేపీ పార్టీ గెలుస్తుందనే నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సరికొత్త నాటకానికి తెర లేపారని విమర్శించారు. ఈ నాటకాలను టీఆర్ఎస్ నాయకులు మానుకోకపోతే త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అనుపాటి రాజిరెడ్డి, దళిత మోర్చ మండల అధ్యక్షుడు దొమ్మాట రాజు, చెర్వారాల చంద్రశేఖర్, రేగుల కుమార్, కుమ్మరి పోచయ్య, రమేష్, నాయిని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు....

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణలో బిజెపి ఆటలు సాగవని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ సరాఫ్ యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు అన్నారు. మునుగోడు ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల కొనుగోలు విషయమై బిజెపి అవలంబిస్తున్న తీరు పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు రామాయంపేటలోని మెదక్ చౌరస్తాలో ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫ్లెక్సీలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులను డబ్బులతో కొనుగోలు చేయాలని చూడడం తెలంగాణ ప్రజలు విశ్వసించరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బిక్షపతి, మండల పరిధిలోని సర్పంచ్‌లు మైలారం శ్యాములు, సుభాష్‌రాథోడ్, నాయకులు దేమే యాదగిరి, మర్కు దత్తు సగర, రాగి ఉమామహేశ్వర్, చింతల రాములు, మెట్టు యాదగిరి, కన్నాపురం కృష్ణా గౌడ్, ఐరేని పృథ్వీరాజ్‌గౌడ్, తోట కిరణ్, యాద నాగరాజుతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోడో యాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ

**మెదక్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రమైన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు దిగంబర్‌రావు పటేల్, పిసిసి సభ్యులు మున్నూరి కిషన్, జెడ్పిటీసీ యాదగిరి, ఎంపీసీ సరోజసాయిలు, కో-ఆప్షన్ చోటుబాయ్, మండల యూత్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి గురువారం రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడోయాత్ర గోడ పత్రిక (వాల్ పోస్టర్)ను మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించడం జరిగింది. శనివారం నాడు దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రమైన రేగోడ్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర మఠం వద్ద నిర్వహించే సభకు మండల కేంద్ర నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, యువకులు, అభిమానులు అందరూ అధికసంఖ్యలో రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దుద్దాల మల్లికార్జున్, ఎంపిటీసీలు నాగిరెడ్డి, శ్రీకాంత్ నాయక్, కొండాపూర్ పిఏసిఎస్ డైరెక్టర్ సాయిలు, మాజీ సర్పంచ్‌లు, మన్నే భాస్కర్, నారాయణ, కొండాపూర్ సంగన్న, మాజీ ఎంపిటీసీలు, నూతన గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**సంగారెడ్డి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** గుమ్మడిదల గ్రామంలోని పాదాల శ్రీనివాస్ కొన్నిరోజుల నుండి పక్షవాతం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం తెలుసుకున్న గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ జిల్లా యువ నేత, నరేందర్‌రెడ్డి, తనవంతు సాయంగా 10 వేల రూ. ఆర్థిక సాయం చేసి కుటుంబానికి బాసటగా నిలిచారు. ఎలాంటి అవసరం వచ్చిన ఇంటికి ఒక పెద్ద కొడుకుల నిత్యం అందుబాటులో ఉంటూ ఏ అవసరం ఉన్న సహాయం చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, అతినారం రాము, నాయకులు సంఘం మల్లేషా, సప్పటి భాస్కర్, కూరగాయల నర్సింలు, సప్పటి శంకరయ్య, పాదాల మహేష్, కొత్తకృష్ణ, నీలం ఐలయ్య, దత్తాత్రేయ, చంద్రారెడ్డి, మేకల యాదగిరి, చందు చారి, శ్రీకాంత్ చారి, బీరప్ప, బాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరావ్‌పేటలో కార్డన్ సెర్చ్

**అల్లాదుర్గం, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకోసం పోలీస్ కాటన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు అల్లాదుర్గం సిఐ జార్జ్ తెలిపారు. అల్లా దుర్గం మండలం వెంకటరావ్‌పేట గ్రామంలో గురువారం తెల్లవారు జామున పోలీస్ కార్డన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటిని పోలీసులు తనిఖీ చేశారు. ఇందులో బాగంగా శాంతిభద్రత పరిరక్షణకు గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలలో శాంతిభద్రతలకోసం మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నూతనంగా కొత్తవ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సిఐ తెలిపారు. అలాగే సరైనపత్రాలు లేని ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు, సరైన పత్రాలు అందజేసి వారి వాహనాలను తీసుకెళ్లాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమలో అల్లాదుర్గం, టెక్మాల్, రేగోడ్ ఎస్ఐలు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, లింగం, సత్యానారాయణ తోపాటు 4 మండలాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంగ్టిలో కాంగ్రెస్ ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశం

**సంగారెడ్డి అక్టోబర్ 27, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం గ్రామం, మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన టిపిసిసి సభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి, టిపిసిసి సభ్యులు పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి తరువాత విలేకర్లతో ముచ్చటించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొని యాత్రను దిగ్విజయం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ నేతలు సీనియర్ నాయకులు కలిసి గ్రామ స్థాయిలో కార్యకర్తలను, రైతులను, కార్మికులు ముఖ్యంగా యువత భారత్ జోడో యాత్రలో పాల్గొనాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ దామ నాగన్న, షాదుల్, పండరి నాయక్, పల్లవి రాథోడ్, సర్పంచ్ వైద్యనాథ్, పిఎసిఎస్ డైరెక్టర్ మనోహర్ పాటిల్, మాజీ సర్పంచ్ కిరు నాయక్, మాజీ సర్పంచ్ మైపతి నర్సిములు, కృపేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మనోహర్, పోతుల సంజయ్, కర్ణం శ్రీను, జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, మాజీ ఎంపీటీసీ మరియమ్మ, మొగుళప్ప, దిలీప్‌కుమార్, పార్టీ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

**నిజాంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మునుగోడులో ఓడిపోతామనే భయంతో అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోళ్లకు బీజేపీ ప్రభుత్వం తెర తీసిందని ఎంపిపి దేశెట్టి సిద్దరాములు విమర్శించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేసిన బిజెపి నేతల తీరును నిరసిస్తూ గురువారం నిజాంపేటలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సిద్దరాములు మాట్లాడుతూ ప్రశాంతంగా నడుస్తున్న సర్కారును పడగొట్టాలని కుట్ర చేశారని, అందులో భాగంగానే ఒక్కో ఎమ్మెల్యేను రూ.100 కోట్లతో కొనాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేయాలనే కుట్రలు బట్టబయలు అవడంతో బీజేపీ నీచ రాజకీయం తేటతెల్లం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు గౌస్, యూత్ అధ్యక్షుడు రాజు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, పార్టీ నాయకులు శ్రీశైలం, శివలింగం, మల్లేశం, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో...

**సంగారెడ్డి మున్సిపాలిటీ, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**



పీఎం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బిజెపి ప్రయత్నాలకు వ్యతిరేకంగా సంగారెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన గురువారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో పీఎం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపికి, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి దృష్టచర్యలను ఖండిస్తున్నా మన్నారు. పార్టీ పీరాయింపులకు బిజెపి ప్రోత్సహిస్తుందని దుయ్యబట్టారు. బిజెపి ఆగడాలు తెలంగాణలో ఇక సాగవని, తెలంగాణ ప్రజలు బిజెపి దృష్టచర్యలను గమనిస్తున్నారని, తగిన బుద్ధిచేప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### హత్నూరలో...

టిఆర్ఎస్ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులకు బిజెపి ప్రోత్సహిసున్నందుకు నిరసనగా గురువారం హత్నూర మండలంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. అనంతరం పీఎం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ అంజనేయులు, ఎంపీపీ నర్సింలు, నాయకులు పి రవి, సోహెల్, గౌస్, వీరస్వామి గౌడ్, పోచయ్య, వీరేశం, హఫీజ్, నవీన్ గౌడ్, కిషోర్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లిలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

**మునిపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు గురువారం నాడు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ఎంపిడివో కార్యాలయం ఎదుట తెరాస పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ, బిజెపి నాయకుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి డౌన్ డౌన్ అంటూ నిరసన తెలపడం జరిగింది. తెరాస పార్టీ అంటూ నిరసన తెలపడం జరిగింది. తెరాస పార్టీ సీనియర్ నాయకులు అల్లం నవాజ్‌రెడ్డి, నారాయణ, మునిపల్లి, చీలపల్లి సర్పంచ్‌లు రమేష్, వీరన్న పాటిల్, డైరెక్టర్ గరీబోద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షులు మౌలానా, టిఆర్ఎస్ పార్టీ మునిపల్లి, బుసారెడ్డిపల్లి గ్రామాల శాఖ అధ్యక్షులు నర్సింలు, ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్‌లు సంగమేశ్వర్, సలావుద్దీన్, నాయకులు వెంకటేష్ గౌడ్, బసంతి, సామేల్, శంకరయ్య, నాగరాజు, పాండు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### కంగ్టిలో...

**సంగారెడ్డి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ కూడలివద్ద గురువారం నాడు నారాయణఖేడ్ శాసనసభ్యులు భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కంగ్టి ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల టిఆర్ఎస్ నాయకులు పీఎం మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో కేసీఆర్ ప్రస్తావించిన బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విజయాలు సాధిస్తుందని ఓర్వలేక, దిగుజరుడు పనులు చేసి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బేదిరింపులకు పాల్పడుతుందని ఎద్దెవ చేశారు. బిజెపి ప్రభుత్వం పతనమయ్యే రోజులు దగ్గరపడ్డయాని ఎంపీపీ ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంగ్టి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, ఎంపీటీసీ గోవింద్‌రెడ్డి, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కాలే రాజు కుర్మ, శేట్కార్ నాగన్న, అస్తురే ప్రకాష్, సోమ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



కంగ్టిలో పీఎం మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు



విశ్వబ్రాహ్మణులతో కలిసి ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

## మునుగోడులో బిజెపి నేతల ప్రచారం

**నర్సాపూర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గురువారం బిజెపి ఓబిసి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. నర్సాపూర్ విశ్వబ్రాహ్మణులతో కలిసి నారాయణపూర్ మండలం లోని గుడిమల్కాపూర్ గ్రామంలో వారు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు బిజెపి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోడ రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ, వెల్మకన్నె సర్పంచ్ రాజేందర్, గుండం శంకర్, విశ్వబ్రాహ్మణ నాయకులు సదానంద్‌చారి, అంజయ్యచారి, నరేందర్‌చారి, దశరథచారి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో కార్డన్ సెర్చ్



కార్డన్ సెర్చ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ షేక్‌లాల్ మధార్

**నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని సునీతాలక్ష్మారెడ్డి, జగన్నాథరావు కాలనీల్లో గురువారం సిఐ షేక్‌లాల్ మధార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, తూప్రాన్ డిఎస్పీ యాదగిరిరెడ్డి ఆదేశాలమేరకు నర్సాపూర్ సిఐ షేక్‌లాల్ మధార్ అధ్వర్యంలో ఎస్ఐ గంగరాజు, ఎస్ఐ 2 శ్రీనివాస్, చిలిపిచెడ్ ఎస్ఐ గౌస్ లు పోలీస్ బలగాలతో ఈ రెండు కాలనీల్లో కాటన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరెండు కాలనీలోని 168 ఇండ్లను చెక్ చేసి పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అంతేగాక 104 వాహనాలను తనికీ చేయగా ఇందులో 22 వాహనాలకు సంబందించి న పత్రాలు సక్రమంగా లేకపోవడంతో వాటిని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరిలించారు. అంతేగాక ఈ కాలనీల్లో కొందరు అనుమానితులుగా గుర్తించి వారి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసులు పట్ల ప్రజలకు మంచి అభిప్రాయం కల్గించేందుకుగాను,ఏమైనా అసాంఘీక కార్యక్రమాలను తెలుసుకునేందుకు కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే సమా చారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఎవరైనా అసాంఘీక కార్యక్రమా లకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ సిఐ షేక్‌లాల్ మధార్ అధ్వర్యంలో ఎస్ఐ గంగరాజు, ఎస్ఐ 2 శ్రీనివాస్, చిలిపిచెడ్ ఎస్ఐ గౌస్ ల తో పాటు పోలీసులు ఆయా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**నర్సాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలని సిఐటియు జిల్లా కోశాధి కారి నర్సమ్మ డిమాండ్ చేశారు.గురువారం ఎంపిడిఓ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి ఎంపిఓ వైద్య శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామాలోని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుండి పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిప డ్డారు. కార్మికుడు మరణిస్తే ఇన్సురెన్స్ పథకం ఉన్నప్పటికి మండలంలో ఇది వర్తించక పోవడం సరైందికాదని అన్నారు. వెంటనే పంచాయతీ కార్మికులకు గుర్తింపుకార్డులు ఇచ్చి ఇతర సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి అఫీస్, కార్మికులు మహేశ్, బిక్షపతి, చంద్రయ్య, కృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం



మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ఎమ్మెల్సీ , మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మ ను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. సిఎం మినీ క్యాంపు కార్యాలయం నుండి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు ప్రధాని నరేంద్రమోడి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎంపిపిలు బాలేష్‌గౌడ్, లతారమేష్‌గౌడ్, టిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, రజిత గౌడ్, లక్ష్మికిషన్‌రెడ్డి, బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, కూరాకుల శ్రీనివాస్, రహీం, బొగ్గుల చందు, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో స్థానిక పోలీసులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం నాడు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందనే నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని సిద్దిపేట క్రాస్ రోడ్డు వద్ద ఇసుక లోడుతో వెళ్తున్న మహీంద్ర ట్రాక్టర్ (టిఎస్ 35 టీ 6091) మరియు జాన్‌డీర్ ట్రాక్టర్ (టిఎస్ 35 ఈ 5952) గల వాటిని పట్టుకుని, డ్రైవర్లు నిజాంపేట మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన పాపి రమేష్, కామారెడ్డి జిల్లా బిక్‌నూర్ మండలం ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన గుడిసె అరుణ్‌లను అదుపులోనికి తీసుకొని విచారించామన్నారు. కాగా తమ ట్రాక్టర్‌లలో రామాయంపేట శివారులోని పిట్ల ప్రకాష్, మరియు గౌరిగారి మల్లారెడ్డిల ఇసుక డంపుల నుండి ఇసుకలోడ్ నింపుకొని అధిక ధరలకు అమ్మడానికి, ఎలాంటి అనుమతి కాగితాలు లేకుండా వెళ్తున్నామని వారు తెలిపారని అన్నారు. ఇద్దరు పంచుల ముందర పంచనామా నిర్వహించి, డ్రైవర్లను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్


కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

## ఓటమి భయంతోనే బిజెపిపై దుష్ప్రచారం

**హుస్నాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపిపై దుష్ప్రచారం చేస్తున్నారని బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ వైకరిని చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లు కనిపిస్తుందని విమర్శించారు. టిఆర్ఎస్ నాటకాలపై త్వరలోనే సుప్రీంకోర్టు సివిల్ జడ్జ్‌తో న్యాయపోరాటం చేస్తామని బండి సంజయ్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, అక్కన్నపేట మండల అధ్యక్షుడు వీరాచారి, నాయకులు బొమ్మగాని సతీష్, కర్ణకంటి నరేష్, రవి, అరుణ్‌రెడ్డి, సమ్మయ్య, సంపత్, కిష్టయ్య, అక్కు శ్రీనివాస్, గుగులోతు రాజునయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**-బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్**


మాట్లాడుతున్న మోహన్‌నాయక్

**అక్కన్నపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా వరి కోతలు మొదలై పదిహేను రోజులు దాటుతుందని, ఇటీవల అధికారులు ఈ నెల 22 నుండే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ మండిపడ్డారు. గురువారం అక్కన్నపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి దోపిడి చేస్తున్నారని, వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంబించి రైతులు నష్ట పోకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు దాసరి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకు సంపత్, రైతులు మాదవరెడ్డి, సీతారాంనాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయాలి

**హుస్నాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** పట్టణంలోని అన్ని వార్డుల్లో గతంలో వేసిన సీసీరోడ్లు మిషన్ భగీరథ పైప్‌లైన్ల వల్ల పూర్తిగా ధ్వంస మయ్యాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం రోజున ట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేసేందుకు ప్రస్తుతం నిధులు కేటాయించిన నేపథ్యంలో జరిగే పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించడం లేరని ఈ విషయంలో మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని జరుగుతున్న పనుల్లో నాణ్యతలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏఈకి వినతిపత్రం అందజేశారు.

## రోడ్లపై గుంతలు పూడ్చిన శివసేన నాయకులు


రోడ్లపై గుంతలు పూడ్చుతున్న శివసేన నాయకులు

**హుస్నాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని 11,12వ వార్డుల్లో సిసి రోడ్లపై ఏర్పడిన గుంతలను గురువారం వార్డు సభ్యులతో కలిసి శివసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఐలేని మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పనుల వల్ల పట్టణంలోని సిసి రహదారులపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారయన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం దృష్టికి తీసుకెళ్ళిన కాని ఎలాంటి మరమ్మతులు చెయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాటసారులు, ప్రయాణికులు రోడ్డుపై ప్రయాణిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందిచి రహదారులకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలన్నారు. లేని పక్షంలో శివసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతమని హెచ్చరి ంచారు.

## లంపిస్కిన్ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

తొగుట, అక్టోబర్ 27, ప్రభాతవార్త : లంపిస్కిన్ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. మండల పరిధిలోని చందాపూర్‌లో గురువారం లంపిస్కిన్ టీకాలు కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకుండా పశువైద్యాధికారులు వేస్తున్న ఉచిత టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నిహారిక, ఆత్మకమిటీ డైరెక్టర్ మల్లేశం, కార్యదర్శి మహేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి

**చిన్నకోడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేసే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. గురువారం వారు మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు అంటేనే హేళన చేసేలా బిజెపి వ్యవహరిస్తుందన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్రలను బిజెపి విరమించుకోవాలన్నారు. టిఆర్ఎస్ బిజెపినాయకులు తప్పుడు అరోపణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోమన్నారు. బిజెపికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏముందన్నారు. ప్రభుత్వాలను కూలదోయడమే బిజెపి పనిగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో బిజెపికి తగిణ గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో బిజెపికి ప్రజలు తగిణ గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు బొడిగే సదానందంగౌడ్, ములకల కనకరాజు, టిఆర్ఎస్ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు


తొగుటలో సిఎం, మంత్రులు, ఎంపి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం


మిరుదొడ్డిలో దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బిజెపి శ్రేణులు

# మునుగోడులో ఓటమి భయంతోనే టిఆర్ఎస్ కొత్త డ్రామా

**సిద్దిపేట అర్బన్/తొగుట/మిరుదొడ్డి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:**
మునుగోడు ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే సిఎం కెసిఆర్ ఎమ్మెల్యేల కొనుగోలు పేరిట కొత్త నాటకానికి తెరలేపారని బిజెపి పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వైఖరికి నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బిజెఆర్ చౌరస్తా వద్ద సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాల్సిన అవసరం బిజెపికి లేదన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల నెత్తిపై రూపాయిపెట్టి అంగట్లో బేరం పెట్టిన చారానకు కూడా వారిని ఎవరూ కొనరని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండ్ల జనార్ధన్, తోడుపునూరి వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, యాదన్‌రావు, సురేష్, సంతోష్, శ్రీనివాస్, వెంకట్, సత్యనారాయణ, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

**తొగుటలో...**

టిఆర్ఎస్ ఎమ్మెల్యే హైడ్రామా.. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యాలు టిఆర్ఎస్ పతనానికి నాందిపలకనున్నాయని బిజెపి మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం అన్నారు. మండల కేంద్రంలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ వైఖరిని నిరసిస్తూ సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ప్రభుత్వ దిష్టిబొమ్మలను శవయాత్ర నిర్వహించి దహనం


సిఎం కెసిఆర్ చిత్ర పటాన్ని దహనం చేస్తున్న బిజెపి శ్రేణులు

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎనిమిదేళ్ల పాలనలలో దుబ్బాక నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమి లేదని రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా గెలిచినతర్వాతే అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తోలుకంటి రాజు, కనకయ్య, కొమ్ము కర్ణాకర్, రమేష్, దుర్గయ్య, చిక్కుడు నాగరాజు, అంజనేయులు, తాళ్ల స్వామి, తాళ్ల సాయి, బోయిని ప్రవీణ్, దేవరాయ నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

టిఆర్ఎస్ నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ గురువారం మిరుదొడ్డిలో బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆధ్వర్యంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. రఘునందన్‌రావుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే టిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తు న్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు రోశయ్య, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సదానందరెడ్డి, నిఖిల్, లింగం, రాములు, ఎల్లం, రమేష్, స్వామి, అశోక్, బాలకిషన్, కుమార్, రాంరెడ్డి, నర్సింలు, నారాయణరెడ్డి, యాదరిగి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.


శ్రీ విద్యా సరస్వతీ అమ్మవారిని దర్శించుకుంటున్న అద్వైతానంద స్వామీజీ

## శ్రీవిద్యాధరి అమ్మవారిని దర్శించుకున్న అద్వైతానంద స్వామీజీ

**వర్గల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** కంచి కామకోటి పీఠం, గంగోత్రికి చెందిన శ్రీ అద్వైతానంద స్వామీజీ గురువారం శ్రీ విద్యాధరి క్షేత్రాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీకి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద విద్యార్థులను ఉద్దేశించి స్వామీజీ అనుగ్రహభాషణం చేశారు. వేదాలు మనుగడకు మూలాలు కాగా, హిందూ సంస్కృతి ప్రపంచానికి దారిని చూపుతున్నట్లు పేర్కొన్నారు. పాశ్చాత్య సాంస్కృతికి పాటుపడుతున్న యువత హిందుత్వంలోని మాధుర్యం కోల్పోతున్నట్లు తెలిపారు. కార్తీకమాస పర్వదినాలలో పుణ్యక్షేత్రాల దర్శనం పుణ్యఫలం ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొని పరమేశ్వరుడి అనుగ్రహం పొందాలని సూచించారు. జగన్మాత శ్రీ విద్యాధరి అమ్మవారి దివ్య రూపం, దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న కాంతి సన్మార్గంలో నడిపిస్తుందని, అమ్మవారి సన్నిధిలోని విద్యార్థులు వేదాన్ని ప్రపంచానికి పంచాలని ఆకాంక్షించారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తున్న బిజెపి

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**
రాష్ట్రంలోని కొందరు తెరాస ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తూ బిజెపి పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి బాలేషంగౌడ్‌లు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రేణుకాఎల్లమ్మ ఆలయం ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజలకు లేనిపోని ఆశలు చూపెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి సహకరించలేదని అన్నారు. కొందరు బిజెపి నాయకులు మంత్రి హరీశ్‌రావు, కెటిఆర్‌లను విమర్శించడం వారి స్థాయికి తగదని, మరోసారి విమర్శలు చేస్తే తెరాస నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తిలేదని అన్నారు. మునుగోడులో తెరాస అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని, ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కెసిఆర్‌వైపే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్లపల్లి సర్పంచ్, సీనియర్ తెరాస నాయకుడు యాదవరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, తెరాస నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, బాలేషంగౌడ్


చాట్లపల్లి చెరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్యదర్గయ్య**

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య అన్నారు. గురువారం చాట్లపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత చేపపిల్లలను గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, మత్స్యకారుల అభివృద్ధి కోసం సబ్సిడీపై వాహనాలను అందించిన ఘనత కెసిఆర్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, గ్రామ తెరాస అధ్యక్షుడు ఎగుర్ల కనకయ్య, గ్రామ ముదిరాజ్ కులస్తులు చంద్రయ్య, బరిగె యాదయ్య, కదుర్ల దేవేందర్, చిలుముల నాగయ్య, కనకయ్య, పర్శరాములు, పోచయ్య, బరిగె యాదయ్య, శ్రీను, కదుర్ల కనకయ్య, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ బందారి నర్సింలు, నాయకులు బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత

**మర్కుక్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన శాంతం గారి రాజమణి, రామకృష్ణ కూతురు సంధ్య వివాహం ఇటీవల జరుగగా రాజమణి పేరిట మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును గురువారం తహసీల్దార్ భవాని, సర్పంచ్ భాస్కర్‌తో కలిసి లబ్ధిదారుకు లక్షా 116 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి సిఎం కెసిఆర్ మేనమామలా కళ్యాణలక్ష్మి పేరిట ఆదుకొని పేద కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

## మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** తమభూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చిన్నశంకరంపేట మండల మిర్జాపల్లి గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు బుధవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సర్వే నంబర్ 112లోని అసైన్డ్ భూమిని పేదలకు పట్టాలను అందించిందని, నార్సింగి మండలానికి చెందిన బాబీ సేటు అనే వ్యక్తి తమ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా తమ భూమి నుండి మట్టిని తరలిస్తూ డబ్బులను జెబులో వేసుకుంటున్నారని వారు తెలిపారు. కాగ మట్టిని అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మిర్జాపల్లి రైతులు

# ఓటమి భయంతోనే ఎమ్మెల్యేను కొనాలని చూస్తున్నారు

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త**
మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే బిజెపి నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసే ప్రయత్నం చేశారని మున్సి పల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకుల తీరును నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవలనే దురుద్దేశంతో బిజెపి నాయకులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు డబ్బుల ఎర చూపి దొరికిపోయారనా న్నరు. ప్రజలు బిజెపి నాయ కులను నమ్మరని వచ్చే ఎన్నికల్లో మునుగోడు గడ్డపై టిఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు


కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

వంగ వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, మార్కెట్ డైరెక్టర్లు గోనెల మధు, కోతాటి విజయ్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మన్‌నాయక్, నాయకులు డాక్టర్ రవి, బొజు రవిందర్, బొల్లి శ్రీనివాస్, చిట్టిగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో...**

టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నంలో పోలీసులకు దొరికిపోయిన బిజెపి నాయకుల తీరును నిరసిస్తూ అక్కన్నపేటలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వారిలో గొల్లకుంట సర్పంచ్ యాదయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నక్కరాజు, నాయకులు రమేష్, శ్రీకాంత్, సారయ్య, అరుణ్, రవి, సాంబరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఏర్పాటు పట్ల టిఆర్ఎస్‌వి హర్షం

**నంగునూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి పార్టీని స్వాగతిస్తు మండలంలోని జెపి తండా, దర్గపల్లి గ్రామాల్లో గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్, భూక్య బిక్షపతినాయక్, నార్ల పురం రాంమోహన్ సూచన మేరకు మండల బిఆర్ఎస్‌వి నాయకులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఒక విద్యార్థి ఒక రూపాయి విరాళ కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్‌వి నాయకులు పెంబర్ల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ అకారం రాజేందర్, యాకుబ్ రెడ్డి, సర్పంచ్ సీత బాలయ్యలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చడం సిద్దిపేట వాసులకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో జెపి తండా ఉప సర్పంచ్ అంజనేయులు, గ్రామశాఖ అధ్యక్షులు సంజీవ్, బిఆర్ఎస్‌వి నాయకులు పిట్టల నరేష్, కృష్ణమూర్తి, నర్సింహులు, రమేష్, సంపత్, భాస్కర్, విద్యార్థులు నరేష్, భారత్, గణేష్, అశోక్, రమేష్, రాజు, నరేందర్‌రెడ్డి, నర్సింలు, అంజయ్య, జగన్‌మోహన్‌చారి, అనంద్, యాదయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, పూర్ణచంద్రర్‌రావు, గణేష్, రమణచారి, నరేష్, రాజు, రాజేందర్, ఎండి యాకుబ్, రోహిత్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు, పవన్, సాయి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎంపిపి

**చిన్నకోడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు సిఎం కెసిఆర్ విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లి గ్రామంలో గురువారం ఉన్నత పాఠశాల అవరణలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద మంజూరైన డైనింగ్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాళ్ల నిర్మించడానికి మన ఊరు మన బడి కార్యక్రమం కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఎంత పంచి పెట్టినా కరిగిపోనిది విద్యా అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి స్వరూప ఎల్లాగౌడ్, ఎంపిటిసి బండి పద్మ మల్లేశంగౌడ్, ఉప సర్పంచ్ షాదుల్లా, పిఆర్ ఎఈ బ్రహ్మం, కాంట్రాక్టర్ ఎదుల్ల శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే : ఎస్ఐ

**అక్కన్నపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త :** వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకు పంపుతామని ఎస్ఐ తాండ్ర వివేక్ హెచ్చరించారు. గురువారం అక్కన్నపేట పోలీస్‌స్టేషన్ ఎదుట సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, తల్లితండ్రులు, పెద్దలు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలు ఇచ్చిన సమయంలో ఏదేని ప్రమాదం జరిగితే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో భాగంగా వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను ఎస్ఐ వివేక్ సిబ్బంది వహనదారులతో కట్టించారు. సరైన ధృవపత్రాలు లేని వాహనాలకు చాలన్లు విదించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ మొగిలి, శ్రీనివాస్, హరీష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ క్యాన్‌ల అందజేత

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 27(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు గురువారం ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్ వాటర్‌క్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని వాటర్ క్యాన్‌లు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా హోమియో వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి


ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాలను పంపిణీచేస్తున్న దృశ్యం

**గజ్వేల్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త):** ప్రభుత్వ హోమియో వైద్యశాలను ఈనెల 31న ప్రజ్ఞాపూర్‌లో పునః ప్రారంభిస్తున్నామని హోమియోపతి వైద్యాధికారి జ్యోతి పేర్కొన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలువార్డులలో ఇంటింటికి సర్వేచేసి ఆయుష్ ఆరోగ్యకరదీపిక పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌లో అన్ని రకాల హోమియో మందులను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్యం ఉచితంగా అందించడంతో పాటు షుగర్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 వరకు వార్డులలో ఇంటింటి సర్వేనిర్వహించి 31వ తేదీన మెగా హోమియో వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి : డిఎస్‌పి వి రఘు

**జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని డిఎస్‌పి రఘు అన్నారు. గురువారం చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలోని రౌడీ షీటర్లు, కమ్యూనల్ రౌడీలు, సస్పెక్ట్ షీట్ కల్గినవారిని పిలిచి సత్ప్రవర్తనపై డిఎస్‌పి అవగాహన కల్పించారు. షీట్ ఉండిఏదైనా నేరాల్లో పాల్గొంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత 10 సంవత్సరాల నుంచి ఎలాంటి కేసు నమోదు కాకపోతే వారిపై ఓపెన్‌అయిన షీట్‌ను క్లోజ్ చేయడానికి ప్రపోజల్స్ పంపిస్తామన్నారు. ప్రతి మాసం 1వ తేదీన పోలీసు ఠాణకు హాజరై సంత కాలు చేయాని పేర్కొన్నారు. షీట్స్ కల వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ తోట భూపతి, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్ ఉన్నారు.

## రైతులకు రూ.50లక్షల రుణాలు మంజూరు

**శంషాబాద్ అక్టోబర్27, ప్రభాతవార్త :**
చిన్న గోల్కొండ రైతు సహకార సంఘం పరిధిలోని చిన్న సన్న కారు రైతులకు 50లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసిన ట్లు సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ తెలిపారు. గురు వారం జరిగిన పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లా డుతూ...నూతన సభ్యత్వం కోసం 55మంది రైతులు దరఖాస్తు లు చేసుకున్నారని తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక రుణాలైన పౌల్ట్రీ ఫార్మ్ పాడి గేదేల పెంపకం తదితర అవసరాల కోసం కోటి రూ పాయలు మంజూరు చేయాలని హైదరాబాద్ జిల్లా కేంద్ర సహకా ర బ్యాంకును కోరుతూ తీర్మానం ఆమోదించారు. సహకార సంఘం పరిధిలో 11 గ్రామాల రైతులు ఉన్నారని వారు లావాదేవీలు జరుపుకొనుటకు వీలుగా ఏటిఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం రణధీర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు రూప, బాల్య నాయక్, దేవేందర్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మంచెర్ల మోహన్ రావు, సీఈఓ యాదయ్య, కా ర్యాలయ సిబ్బంది, సురేష్, మధుమతి, జగపతిబాబు, పాల్గొన్నారు.

## ప్రతి విషయంపై విద్యార్థులు అవగాహన కలిగియుండాలి

**పెద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:**
ప్రతి విషయంపై విద్యార్థులు అవగాహన కలిగియుండాలని పెద్దే ముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయా పాఠశాలల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీసు సిబ్బంది రోజా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదును తప్పనిసరి చేయాలి

**ఎద్దేముల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:**
ఏఈఓలు ప్రతి రైతుల సర్వే నెంబర్ల వారిగా ఖచ్చితమైన పంట ల నమోదును తప్పనిసరి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. గురువారం పెద్దేముల్ మండలం జనగాం గ్రామంలోని సుమారు 20 సర్వే నెంబర్ల వరకు పంటల నమోదును ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ పంటల నమోదును తప్పనిసరి చేయాలని, నమోదు ఉన్న పంటల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పంటల నమోదుకు రైతులందరు సహకరించాలని అన్నారు.


మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

## మోదీ దిష్టిబొమ్మ దహనం

**జోగిపేట, అక్టోబర్27, ప్రభాతవార్త:** మునుగోడులో టిఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి బిజెపిలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ గురువారంనాడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయటం హేయనీయమని విమర్శించారు. మునుగోడులో బిజెపి గెలిచే అవకాశాలు లేకపోవటంతోనే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, జాగృతి రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, మాజీ ఏఎంసి చైర్మెన్ మల్లిఖార్జున్‌గుప్త, కౌన్సిలర్లు దర్గేష్, చందర్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్, నాయకులు కడాల రాములు, పిట్ల లక్ష్మన్, సి.హెచ్. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**జోగిపేట, అక్టోబర్27, ప్రభాతవార్త:** వరంగల్‌లో నవంబర్ 4,5,6 తేదీలలో నిర్వహించనున్న పిడిఎస్‌యూ రాష్ట్ర మూడవ మహాసభల గోడపత్రికను గురువారంనాడు జోగిపేట నెహ్రూ మెమోరియల్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు సురేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బలిదానంతో ఏర్పడిన తెలంగాణలో ప్రభుత్వం విద్యారంగానికి తగినంత ప్రాధాన్యత ఇవ్వడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి హర్షిత్, డివిజన్ నాయకులు చంద్ర, శివ, సందీప్, ప్రవీన్‌కుమార్, ఎలేజర్ రమేష్, జోయల్ సందీప్, క్రిష్ణ, అమీర్, ప్రభుసాగర్, శ్రీనివాస్, సందీప్, క్రిష్ణ, లోకేష్, పవన్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ లిస్టులో ఆధార్ సీడింపై అవగాహన

**కంది, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఓటర్ లిస్టులో ఆధార్ సీడింగ్ పై సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్ సీడింగ్‌పై అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలకు చెందిన బూత్ లెవల్ అధికారులకు తహసీల్దార్ పలు సూచనలు చేశారు. ఆధార్ సీడింగ్ పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్‌కుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నాగల్‌గిద్దలో పోలీసుల సైకిల్ ర్యాలీ


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసుల దృశ్యం

**నాగల్‌గిద్ద, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో పోలీసులు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఆదేశాల మేరకు గ్రామంలోని పోలీసు ఠాణా నుంచి పోలీసులు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. సైకిల్ ర్యాలీలో పోలీసులతో పాటు మండలంలోని మోడల్ కళాశాల, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయరావు, మోడల్ కళాశాల ప్రిన్సిపాలన రమేష్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రమేష్‌పాటిల్, పోలీసు సిబ్బంది అబ్రహం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడులో ఈటల జమునతో కలిసి బిజెపి ప్రచారం


బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సతీమణి జమునతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**జిన్నారం, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మునుగోడు శాసన సభ ఉప ఎన్నికలను పురస్కరించుకుని గురువారం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ధర్మపత్ని ఈటల జమునతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి నాయకులు టి రవీందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని సంస్థనారాయణపురం మండలంలోని 98వ బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి భారీ మెజార్టీలో శాసన సభ మెట్లు ఎక్కేలా ఓట్లతో ఆశీర్వదించాలని ప్రజలకు ఈటల జమున, రవీందర్‌రెడ్డిలు వినతి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అద్దెల్లి రవీందర్, అమీన్‌పూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ఆగారెడ్డి, నాయకులు శ్రవణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని బలి తీసుకున్న అతివేగం

**పెద్దమండడి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** అతివేగం నిండు ప్రాణాన్ని బలిగొంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొత్తకుంట తాండాకు చెందిన లోకేష్, మోహన్, ధనమ్మ, చిన్నారి అక్షిత అనే వ్యక్తులు పెద్దమండడి సమీపంలో టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై వస్తుండగా పెద్దమండడి గ్రామానికి చెంది న కొత్త చెన్నకేశవులు అనే వ్యక్తి టీఎస్ 05 యుడీ 1637 నెంబర్ గల టాటా ఏసీ ఆటో ను అజాగ్ర త్తగా అతి వేగంగా ఆటో ను నడుపుతూ టీవీఎస్ ఎక్సెల్ ను ఢీ కొట్టడంతో టీవీఎస్ ఎక్సెల్‌య పై ఉన్న కాట్రావత్ అక్షిత అనే రెండేళ్ల చిన్నారి అక్కడిక్కడే మృతి చెందగా బైక్ పై ఉన్న లోకేష్, మోహ న్, ధనమ్మ అనే వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత

**కల్వకుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని 21వ వార్డులో నివాసం ఉంటున్న విజయలక్ష్మి ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫౌండేషన్ తరుపున రూ.10వేలు వెచ్చించి విజయలక్ష్మి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ట్రాక్టర్ ఇటుకను సమకూర్చారు. గురువారం ఫౌండేషన్ సభ్యులు విజయలక్ష్మిని పరామర్శించి ఇటుక లోడ్‌ను అందించి అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీపతిరాజు, గణేష్, హసన్, షఫీ, తాండ్ర శేఖర్, పాలాది శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు

- అందోలు చెరువుకింద భూముల్లో కొత్తగా వెలుస్తున్న వెంచర్లు
- ఇరిగేషన్ డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు మూసివేస్తున్నా పట్టించుకోనివైనం
- నోటీసులతోనే సరిపెడుతున్న ఇరిగేషన్ అధికారులు

**జోగిపేట, అక్టోబర్27, ప్రభాతవార్త:** పెరిగిపోతున్న జనాభాకు తగినన్ని ఇండ్లు లేకపోవటంతో పచ్చని పంటపొలాలు కాంక్రీటు జంగల్లుగా మారుతున్నాయి. ఈ వాతావరణం మున్సిపల్ కార్పోరేషన్లలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సోకింది. విస్తరిస్తున్న గ్రామీణ ప్రాంతాలతో కొత్త వెంచర్లకు డిమాండ్ బాగా పెరిగింది. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని కొంతమంది రియల్టర్లు అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ప్రధాన రహదారుల వెంట భూములు కొనుగోలుచేసి, వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వెంచర్ల ఏర్పాటులో మాత్రం నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఓ వెంచర్ ఏర్పాటు చేయాలంటే పలు కఠినమైన నిబంధనలు ఉన్నాయి. అయితే వెంటర్లు ఏర్పాటు చేస్తున్న రియల్టర్లు అధికారులకు అవసరమైనవి ముట్టజెప్పి తమకు కావాల్సిన అనుమతులు తీసుకుంటున్నారు. అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మూడు వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. జోగిపేట మల్లన్న గండి ప్రాంతంలో ఓ వెంచర్, అందోలు చెరువు కింద మరో వెంచర్‌లు ఏర్పాటు చేస్తుండగా, అందోలు చెరువుకింద హౌసింగ్ బోర్డు కాలనీకి ఎదురుగా మరోవెంచర్ పూర్తయింది. ఇంతవరకు సక్రమంగానే ఉన్నా, అసలుకథ ఇక్కడ వెంచర్ ఏర్పాటుకు అవసరమైన ఇరిగేషన్‌శాఖ నుంచి మాత్రం ఎలాంటి ఎన్‌వోసి తీసుకోలేరు. అందోలు చెరువు కింద ఏర్పాటు చేసిన, చేయబోతున్న వెంచర్లలో నుంచి చెరువురు సంబంధించిని ఇరిగేషన్ డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు ఉన్నాయి. వాటిని మూసివేసి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు.

### నిద్రావస్థలో ఇరిగేషన్ అధికారులు

అందోలు చెరువు కింద కొత్తగా వెంచర్లు ఏర్పాటు చేస్తుండగా, ఇందుకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌వోసి తీసుకోవాలి. చెరువుకింద పంటపొలాల కోసం సంవత్సరాల తరబడిగా ఉన్న ఇరిగేషన్ డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు ఇక్కడ ఉన్నాయి. అయితే గతంలో చెరువులో నీళ్ల లేని సమయంలో ఈ డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లు మూసుకుపోయాయి. దీనిని ఆసరాగా చేసుకొని, ఇక్కడ భూములుకొన్న రియల్టర్లు వెంచర్లు వేసేందుకుగాను ఆ డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లను పూర్తిగా మూసివేసి వెంచర్లు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల వీటి వెనకాల ఉన్న భూములకు నీళ్ల వెళ్లే ఆస్కారంలేకుండా పోతుంది. చెరువు కింద భూముల్లో వెంచర్లు వెలుస్తున్నాకూడా ఇరిగేషన్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. ఇక్కడే కాకుండా జోగిపేట మల్లన్న


జోగిపేట మల్లన్న గండి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వెంచర్

గండి సమీపంలో కూడా ఓ వెంచరును ఏర్పాటు చేస్తున్నారు. అందోలు చెరువుకు సంబంధించిన ఓ డిస్ట్రిబ్యూషన్ ఛానల్ ఈ వెంచర్ మధ్యలోనుంచి వెళ్తుంది. ప్రస్తుతం దానిని మూసివేయటం జరిగింది. ఈ విషయంలో ఆ వెంచర్ కిందిభాగంలో ఉన్న రైతులు కొంతమంది వ్యతిరేకించగా వెంచర్‌కు అవతలి భాగంలో నుంచి కాలువ తీయిస్తానని రైతులను సముదాయించారు. అయితే అది ఇప్పటికీ ఇంకా వివాదంగానే ఉంది.

### ఇరిగేషన్ శాఖ ఎన్‌వోసి లేకుండానే ఓ వెంచర్‌కు అనమతులు?

అందోలు చెరువు కింద హౌసింగ్‌బోర్డు కాలనీకి ఎదురుగా రోడ్డుకు ఆవలివైపున ఏర్పాటుచేసిన ఓ వెంచర్‌కు ఇరిగేషన్‌శాఖ నుంచి ఎలాంటి ఎన్‌వోసి లేకుండా అన్నిఅనుమతులు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ వెంచర్‌కు సంబంధించి అన్ని అనుమతులు తీసుకోవటంతోపాటు ఇప్పటికే ఆ వెంచర్లో కొన్ని ప్లాట్లు రిజిస్ట్రేషన్లు కూడా జరిగినట్లు తెలుస్తుంది. అయితే ఇదే విషయమై అందోలు ఇరిగేషన్ ఏఇ మజర్‌ను వివరణకోరగా తమశాఖ నుంచి ఎలాంటి ఎన్‌వోసి ఈ వెంచర్‌కు ఇవ్వలేదని, ఇప్పటికే రెండు వెంచర్లకు నోటీసులుకూడా ఇచ్చామని, దీనికి కూడా నోటీసులు ఇస్తామని తెలిపారు. నోటీసులకు స్పందించకుంటే వెంచర్ ఓనర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయటంతోపాటు డిస్ట్రిబ్యూషన్ ఛానళ్లనుల తిరిగి యదావిధిగా తీయిస్తామని తెలిపారు.

## ఆరోగ్య పరిరక్షణకు నడుం బిగించాలి

**-ఫార్మశీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ సూచన**

**పటాన్‌చెరువు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఫార్మశీ విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణలో తమకున్న జ్ఞానాన్ని సమాజానికి పంచి, ప్రజలను ఆరోగ్య పరంగా చైతన్యవంతుగా మారేలా తమ వంతు చొరవ చూపాలని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ సూచించారు. గీతం ఫార్మశీ విద్యార్థుల సంఘాన్ని గురువారం ప్రిన్సిపాల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, ఔషద వినియోగం, వ్యాధులకు గురికాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలను ఫార్మశీ విద్యార్థులు ప్రజల్లోకి తీసుకుపోవాలని, అప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. క్యాన్సర్ వ్యాధి ప్రబలడానికి గల కారణాలను వివరించాలని, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. కోవిడ్ వ్యాక్సిన్‌పూ అపోహాలు–వాస్తవాలను ఫార్మశీ మూడో ఏడాది విద్యార్థిని ఆర్ నితీషా సిమ్రాన్, క్యాన్సర్ కారకాలు, నివారణ చర్యలపై ప్రతిభ, యాంటీబయోటిక్స్ వినియోగం–తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫార్మశీ తొలి ఏడాది విద్యార్థి విఘ్నేష్, వీధుల వెంట నిరుపేదల జీవనంపై తబస్సుమ్‌లు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సి పవన్‌కుమార్, డాక్టర్ జితేంద్ర పాటిల్‌లు జీఈపీఎస్ఏ ప్రాముఖ్యతపై వివరించారు. డాక్టర్ రాకేష్ బారిక్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

### సియోన్ చర్చికి నీలం మధు ఆర్థిక సహాయం

**జిన్నారం, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జిన్నారంలోని సియోన్ చర్చికి రంగులు అద్దేందుకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తన వంతుగా గురువారం ఆర్థిక సహాయం అందచేశారు. చర్చికి రంగుల అద్దేందుకు గాను నీలం మధు తన వంతుగా 15వేల రూపాయలు అందచేశారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు నీలం సత్యనారాయణ, కావాలి శేఖర్, పుట్టి భాస్కర్, మాజీ ఎంపిటిసి సభ్యులు దబ్బా శ్రీనివాస్, పుట్టి వీరాస్వామి, అంబటి కృష్ణ, మోర, బిక్షపతి, నీలం రాము, నీలం వెంకటేశ్, ఎందని, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్‌హాల్ లో శుక్రవారం ఉదయం 9గంటలకు వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనదని జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని పోలీస్ స్టేషన్లు, పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.

## బస్సు రవాణా కోసం కంప చెట్ల తొలగింపు

**పెబ్బేరు,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వై శాఖాపూర్ మీదుగా పామాపురం మార్గంలో ఉన్న కంప చెట్లను తొలగించినట్లు శాఖాపూర్ సర్పంచ్ రవి కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బస్సు రవాణా కోసం ఇబ్బందిగా ఉన్న కంప చెట్లను రహదారికి ఇరువైపులా తొలగించాలని ఆదేశించడంతో గ్రామస్తులతో కలిసి కంప చెట్లను బేసీబీ తో తొలగించినట్లు ఆయన తెలిపారు. వెళ్లే గ్రామ ప్రజలు, పెద్దలు బస్సులు రవాణా సౌకర్యం కోసం మంత్రి నిరంజన్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే స్పందిన మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాలతో మంత్రి నిధులతో శాఖాపూర్ నుండి పామాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నరికివేస్తూ రోడ్డుకు గుంతలలో మట్టి కొట్టించి బస్సు రవాణా సౌకర్యం కోసం జేసీబీ తో రహదారి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖాపూర్ వై గ్రామస్తులు, గ్రామ ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, వెంకటన్న గౌడ్, ఉప్పరి కృష్ణయ్య, వార్డు సభ్యులు రంజాన్, మధుగని రామకృష్ణ యాదవ్, గువ్వల గోపి, గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**శ్రీరంగాపూర్,అక్టోబర్ 27 ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఎస్ఐ కేటీ మల్లేష్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై బస్టాండులో గాంధీ చౌరస్తా వరకు వెళ్లి తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్ర కీలకమైందని, ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణంలో పోలీసులు అక్కడకు చేరుకుని సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలను నిత్యం స్మరించుకోవడం మనందరి బాద్యత అని, అమరుల త్యాగం మరువలేనిదని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కోరారు. ఎస్ఐ కేటీ మల్లేష్ తో పాటు పోలీసు సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్, తెరాస మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, భజన పెంటయ్య, చంద్రయ్య, రాఘవేంద్ర, గ్రామస్థులు సైకిల్ ర్యాలీ లో పాల్గొన్నారు.


జాతీయ సదస్సులో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గణేశ్

## రాజకీయ బాగ్యస్వామ్యంపై జాతీయ సదస్సు

**జహీరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల రాజకీయ బాగ్యస్వామ్యంపై పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహించారు. జాతీయ సదస్సును విద్యాశాఖ కమీషనర్ నవీన్ మిట్టలన జూమ్ మాధ్యమం ద్వార ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ సమాజంలో అన్ని తరగతుల వారు భాగ్యస్వాములు అయితేనే ప్రజాస్వామ్యం విజయ వంతం అయినట్లు అన్నారు. డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఆరంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సదీమ్ ఫాతిమా ప్రసంగిస్తూ సమాజంలో అణగారిన వర్గాల భాగ్యస్వామ్యం రాజకీయంలో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ అఫ్రోజ్ అలం, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసరన గణేశ్, డాక్టర్ మదుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ నజుల్లా, డాక్టర్ జగన్నాథం, కళాశాల ప్రిన్సిపాల్, జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్‌గౌస్, డాక్టర్ సరేందర్, డాక్టర్ అస్లాం ఫారుఖీలు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో ప్రజా బాంధవుడు మహేష్‌గుప్త

**శివ్వంపేట, అక్టోబర్27 ప్రభాతవార్త:** ప్రస్తుత తరుణంలో ప్రజల కోసం తన సంపాదనలో భాగంగా ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవడమే కాకుండా తెలిసిన వెంటనే వారి ఊర్లకు వెళుతూ పరామర్శిస్తూ తక్షణమే ఆర్థిక సహాయం అందజేస్తున్న ఓ ప్రజా బాంధవుని ఉదార స్వభావమిది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన పబ్బా అంజయ్య కుమారుడు పబ్బా రమేష్‌గుప్త, స్వరూప దంపతులకు ఏకైక కుమారుడు ప్రస్తుత శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్త చిన్న వయస్సులోనే ప్రజల హృదయాల్లో పేరు సంపాదించుకుంటున్నారు. మొదటి నుండి కష్టాల్లో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే ఆయన మనస్తత్వం అని చాలా మంది అంటున్నారు. రాజకీయాల పరిణామాల దృష్ట్యా శివ్వంపేట మాజీ సర్పంచి రమేష్ గుప్త కుమారుడు మహేష్ గుప్త రాజకీయాల్లోకి వచ్చి ఈ నియోజకవర్గంలోనే భారీ మెజారిటీతో శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులుగా గెలుపొందడం జరిగింది. ఇప్పటి వరకు ఈ మండలంలో కోట్లాది రూపాయల సొంత డబ్బులతో మంచినీటి బోర్లు వేయిస్తూనే ఆర్థికంగా లేని పేద ప్రజలకు సహాయం అందిస్తున్నారు. ఆయనకు ఉన్న భక్తి భావంతో చాలా గ్రామాల్లో దేవాలయాలకు లక్షలాది రూపాయల విరాళం అందిస్తూనే ఉన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికే గుర్తింపు వచ్చ విధంగా అత్యంత శక్తి పీఠమైన శ్రీ భగళాముఖి దేవాలయ నిర్మాణంలో మహేష్ గుప్త కుటుంబం కూడా ప్రధాన పాత్ర పోషిస్తుందని వారిని పలువురు ప్రముఖులు, మేధావులు, ప్రజలు అభినందిస్తున్నారు.

## సేవా సంకల్పమే తనకు శ్రీరామ రక్ష అంటున్న రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, అక్టోబర్27 ప్రభాతవార్త:** దైవ కార్యక్రమాలకు సేవలు అందిస్తుండటంతో పాటు పేదలను ఆదుకోవడం అనే ప్రధాన సంకల్పం తనకు శ్రీరామ రక్ష అంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత, పూడూరూ శ్రీ హరిహరనందన అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త రొండ మల్లారెడ్డి అంటున్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుండటం ఆయన గొప్పతనమని పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మల్లారెడ్డిని అభినందిస్తున్నారు. కోట్లాది రూపాయల తన స్వశక్తి సంపాదనతో పూడూరు గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని నిర్మించి తెలంగాణ రాష్ట్రానికే గుర్తింపు తీసుకువచ్చిన మహనీయుడని ప్రశంసిస్తున్నారు. అయ్యప్ప స్వామి ప్రతిరూపంలో ఉన్న రొండ మల్లారెడ్డికి వేలాది మంది అయ్యప్ప స్వాములు ఆశీర్వచనాలు అందిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా ఈ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మల్లారెడ్డిని తప్పకుండా ఆహ్వానిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల పీఠాధిపతులు, ప్రధాన అర్చకులు రొండ మల్లారెడ్డిని సత్కరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. స్వర్గీయ రొండ బుచ్చిరెడ్డి, లక్ష్మీ దంపతులకు మల్లారెడ్డి జన్మించడం పుణ్యఫలమని అంటున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ ప్రధాన ఉద్యమంలో కూడా రొండ మల్లారెడ్డి తనవంతు ప్రధాన భూమికను పోషిస్తున్నారు.


నవ ఓటర్లకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## నవ ఓటర్ల మద్దతు టిఆర్ఎస్‌కే : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం శాసన సభ ఉప ఎన్నికలో కొత్తగా నమోదయిన ఓటర్లు (నవ ఓరటర్లు) టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు పలికేందుకు సన్నద్ధమయినట్లు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డి గూడెంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కొత్తగా ఓటు హక్కును పొందిన యువకులు ఎమ్మెల్యేను కలుసుకుని తమ ఓటు టిఆర్ఎస్‌కే అని సూచించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీ గల అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు పలకాలని, అప్పుడే బంగారు తెలంగాణకు సహకరించిన వారవుతారని యువతీయువకులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### విలేఖరులను దూషించిన రాజుగౌడ్‌పై చర్యలు తీసుకోవాలి

**అమీన్‌పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** అకారణంగా విలేఖరులను దూషించడమే కాకుండా దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులు రాజుగౌడ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యుజే ఐజెయు సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. కొల్లూర్‌లో జరిగిన పేకాట రాయుళ్ల అరెస్టు విషయంపై వివరాలను సేకరిస్తున్న మీడియా ప్రతినిధులను రాజుగౌడ్ తన అనుచరులతో వచ్చి ఇష్టానుసారంగా బూతులు తిట్టడమే కాకుండా దాడి చేశారు. దీంతో రాజుగౌడ్‌పై మీడియా ప్రతినిధులు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను హరించడం సరైన విధానం కాదన్నారు.

### వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**అమీన్‌పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నరేంద్రనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌విఆర్ రెడ్డి ఫ్రెష్ చికెన్ సెంటర్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కో అప్షన్ సభ్యులు రాములు, టిఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం


ఇంటింటి ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు

**సదాశివపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా గురువారం చౌటుప్పల్ 11వ వార్డులో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అదేశాల మేరకు మణికంఠ నగర్‌లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరఫున ఇంటింటి ప్రచారంలో సదాశివపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేరుగా పేదవారికే చెందుతున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అలాగే రైతులకు, గృహస్తులకు 24గంటల విద్యుత్ ఇచ్చే ప్రభుత్వం మన కేసిఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. పేదలను నడ్డి విరిచే కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుధాకర్, నర్సింహరెడ్డి, స్థానిక నాయకులు భాస్కర్, శ్రీనివాస్, రాజు, సాయిలు, పాపయ్య, రాజు, బాలకిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న పేట పోలీసుల దృశ్యం

**సదాశివపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం సదాశివపేట పట్టణ సిఐ నవీన్ కుమార్ అధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు, తిరిగి పోలీస్‌స్టేషన్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను ఎప్పటికి మర్చిపోలేమన్నారు. ఈ సైకిల్ ర్యాలీలో ఎస్ఐ సుదర్శన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బీజేపీ చేపట్టిన కుట్రను తిప్పికొట్టిన ఎమ్మెల్యేకు పాలాభిషేకం

**ఉప్పునుంతల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు కుట్రకు నిరసనగా గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల్లో ఎలాగైన గెలువాలనే అధర్మ యుద్ధంలో న్యాయం ధర్మం వైపు నిలబడిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఎమ్మెల్యేకు మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రావు, ఎల్లయ్యయాదవ్, తాడూర్ కృష్ణయ్య, రాంచంద్రయ్య, కర్నాటి సత్యనారాయణ, వట్టె శ్రీనివాస్‌యాదవ్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

### భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

**కల్వకుర్తి, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిన జోడో పాదయాత్ర ఈ నెల 29న జడ్చర్ల మున్సిపల్ మీదుగా కొనసాగే పాదయాత్రకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## తపాసు డివిజన్ స్థాయి సమావేశం

**ఉప్పునుంతల, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపాసు) డివిజన్ స్థాయి సమావేశాన్ని అచ్చం పేట పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శేఖర్ ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో పనిచేసిన జిల్లా అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెంట్యానాయక్‌లకు ఘన వీడ్కోలు పలుకుతూ నూతనంగా ఎన్నికైన వారికి బాధ్యతలు అప్పగిస్తూ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి రాజస్వ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తపాసు జిల్లా అధ్యక్షులు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్‌లు వేర్వురుగా మాట్లాడుతూ విద్యార్థుల దేశభక్తిని, భారతీయ సాంస్కృతిని పెంపొందించి భావి తరాల నిర్మాతలుగా తీర్చిదిద్దుటకు సంఘం కృషి చేయాలన్నారు. అన్ని కేటగిరిల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించి, సీపీఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరద్ధరించాలన్నారు. 317 జీఓ ద్వారా స్థానికేతర జిల్లాకు బదిలీ అయిన ఉపాధ్యాయులను స్వంత జిల్లాలకు వచ్చే అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని మండల అధ్యక్ష, కార్యదర్శ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.